# కప్పలు

పొట్లూరు సుబ్రహ్మణ్యం




"సూటు కేసులు గీటు కేసులూ సర్దేశాను. అందరూ రెడీ కండి. ట్రెయిను బయలుదేరడానికి ఇంక గంట టైమే ఉంది" అంది శచీంద్ర.

"సూటుకేసులు సరే. కనిపిస్తూనే ఉన్నాయి. మరి గీటుకేసు లేమిటి?" భార్యనే చూస్తూ ఆశ్చర్యంగా అడిగాడు రవీంద్ర.

"గీటుకేసులంటే మరి...." ఆలోచనలో పడిపోయింది శచీంద్ర. అందరూ అంటూంటే తనూ అంది. దీనికేదైనా అర్థముందా. లేకుంటే ఆ పదాన్ని అందరూ ఎందుకు వాడుతారు. ఏదో మాత్రం ఉంది అనుకొంది.

ఆమె ఆలోచనలు చదివినట్లుగా, "దానికీ ఓ బ్యూటిఫుల్ అర్థముందోయ్. మన ఊరికి వెళ్లిన తరువాత గీటు గీచి మరీ చెబుతాను. అంతవరకూ సస్పెన్స్" అన్నాడు రవీంద్ర కన్ను గీటుతూ.

ఇంతలో గెంతుకుంటూ వచ్చాడు వాళ్ల ఏకైక సంతానం పన్నెండేళ్ల ధర్మేంద్ర. వాడు వాళ్ల తాతయ్య ఊరికి వెళ్లాలని తెలిసినప్పటినుంచీ పల్లానికి ప్రవహించే పాదరసంలా ఒక చోట నిలవడం లేదు.

"మొన్న స్కూల్లో లాంగ్ జంప్‌లో సెకెండు ప్రైజు వచ్చింది గదా. ఈసారి ఫస్టు ప్రైజు తెచ్చుకొనే అవకాశం వచ్చింది నాన్నా."

"ఎలారా" ప్రేమగా అడిగింది శచీంద్ర.

"తాతయ్యగారి ఊళ్లో పొలాల్లో గుంటలున్నాయిగా. అక్కడ కప్పలున్నాయిగా. కప్ప మూమెంట్స్ కనిపెడతా. అది వెనుక కాళ్ల మీద నిలబడి శరీరాన్ని సాగదీసి ఎలా జంప్ చేస్తుందో పరీక్షించి అదే ప్రకారం నేనూ ప్రాక్టీస్ చేస్తా. నాసామిరంగా ఈసారి ఫస్టు ప్రై.. నాదే" సంబరంగా అన్నాడు ధరేంద్ర.

"అహహా... ఏం ప్రాక్టికల్ నాలెడ్జిరా నీది. ఎగిరే

## పాయసం పద్యాలు

### వామ్మో! ఎండలు!!

రాక్షసులు ప్రయోగించే
వేడి జ్వాలల్లా ఎండలు -
ఆకలి పైకెగసి రెచ్చి పోయిన
డ్రాకులాల్లా ఎండలు

* * *

భుగ భుగలు, సెగ సెగలు -
వీధి మనుషులకు శాపాలు
పక్షి, పశువులకు అగ్ని ధూపాలు
బహుశా ఇవి దేవుడి కోపాలు!

### పంచమ వేదం

ఆధిపత్యానికై ఆరాటం
భూమి కోసం పోరాటం
సింహాసనానికై కార్పణ్యం,
వెరసి మహాభారతం!

### దాశరథి!

మంచిమనసు నైర్మల్యం పెన్నిధి
సమీక్షలైనా ప్రోత్సాహమే తన విధి
పొట్టి వాడైనా సాహిత్య మహోదధి
యువతరం పెన్నిధి, దాశరధి!

\- పాయసం సుబ్రహ్మణ్యమహర్షి

పక్షిని చూసి రైట్ సోదరులు విమానాన్ని కనిపెట్టినట్లు, కప్ప జంపింగ్‌లు ఫాలో అయి నువ్వు లాంగ్ జంప్‌లతో ఇన్నింగ్స్ సాధిస్తావన్నమాట. బెస్టాఫ్ లక్‌రా" అభినంధించాడు రవీంద్ర.

"వాడ్ని అలా ప్రోత్సహించకండి. మురికి గుంటల్లో ముచ్చట్లా నేనొప్పుకోను. వాడు ఆవైపు వెళ్లకుండా కాపలా పెడతాను."

"నువ్వు కాపలా పెట్టినా సరే. కసి దీరా కొట్టినా సరే, నేనక్కడికి వెళ్లాల్సిందే. లాంగ్ జంప్ నేర్చుకోవాల్సిందే" భేతాళుడి శవాన్ని భుజాన వేసుకొని మోసే పట్టువదలని విక్రమార్కుడిలా అన్నాడు ధరేంద్ర.

"ఒరే ఝాన్సీరాణి లాంటి మీ అమ్మతో గొడవెందుకురా. నిజంగానే నీ వీపు చీరేస్తుంది. నా జాగ్రత్తలో నేనుంటాను కాబట్టి నేను కూడా అడ్డురాను. అయినా ఇక్కడ మద్రాసులో లేని కప్పలట్రా. వీటికి రాదా లాంగ్ జంప్" భార్య కోపాన్ని కాస్త కంట్రోలు చేయాలని కోపం నటిస్తూ అన్నాడు రవీంద్ర.

"నా పొజిషన్ మీకర్థం కాదు డాడీ. స్కూలుకు రోజూ స్కూలు బస్సులో వెళ్లాల్నా. ఇక మురుగు కాలువలు దగ్గరకు, మురికి గుంటలు దగ్గరకు వెళ్లే అవకాశం ఎక్కడుంది? ఆదివారాలు మీతో పార్కులకు వస్తే అక్కడ గుంటలు శుభ్రంగా ఉంటాయి. ఇక బీచ్ ఒడ్డున కప్పలు కనబడనే కనబడవు. నాన్నా. ఇంకో ట్రేడ్ సీక్రెట్ చెప్పనా. ఈ అయిడియా నా కొక్కడికే వచ్చింది. మిగతా వాళ్లకు తెలిస్తే నాలాగే వాళ్లూ ప్రాక్టీస్ చేసి నాకు ప్రైజు రాకుండా చేస్తారు. అందుకే ఎవరికీ తెలియకుండా పల్లెటూరిలో ప్రాక్టీసు చేద్దామని" అన్నాడు వాడు తెలివినంతా ప్రదర్శించి.

"రేయ్. ఇక వ్యర్థప్రసంగాలాపి ఓ మూల బుద్ధిగా కూర్చో. ఏమండీమీరు వెళ్లి టాక్సీని పిలవండి. ఇక ఆలస్యం చేస్తే అక్కడ రైలు కాస్తా వెళ్లిపోతుంది" అంది శచీంద్ర.

రవీంద్ర వెళ్లి టాక్సీ మాట్లాడుకొని వచ్చాడు. లగేజీలు టాక్సీలో వేసుకొని సెంట్రల్ స్టేషను చేరుకోవడానికి ఇరవై అయిదు నిముషాలు పట్టింది. గన్ ప్రేలిస్తే పరుగెత్తడానికి సిద్ధంగా ఉన్న ఒలింపిక్ రన్నర్‌లా గంట కోసం ఎదురు చూస్తూ కదలడానికి సిద్ధంగా ఉంది హైదరాబాదు ఎక్స్‌ప్రెస్. ముందుగానే సీట్లు రిజర్వు చేసుకొని ఉన్నందువలన వెళ్లి దర్జాగా ఆ ఏ.సి. కంపార్టుమెంటులో కూర్చున్నారు రవీంద్ర, శచీంద్ర, ధర్మేంద్ర.


సరిగ్గా ఆ సాయంత్రం నాలుగు గంటలకు మద్రాసు సెంట్రల్ స్టేషన్ నుంచి బయలుదేరిన హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ ఆకలిగొన్న వ్యక్తి ఆవురావురుమంటూ విందు భోజనం తిన్నట్లు అలసట లేనట్లు పరుగులుతీసి రాత్రి ఏడుంబావుకు నెల్లూరు రైల్వేస్టేషన్లో ఆగింది. రైలు దిగి అక్కడ్నుంచి మళ్లీ టాక్సీలో పదిహేను నిముషాలకు ఆర్టీసీ బస్టాండు చేరాడు రవీంద్ర తన ఫ్యామిలీతో.


(అక్కడ అరగంట ఆలస్యంగా బయలుదేరిన ఆర్టీసి బస్సు గారాలు పోతున్నట్లు తన గమనం సాగించి నందలూరు గ్రామానికి రాత్రి తొమ్మిది గంటలకు చేరింది. విసుక్కుంటున్న శచీంద్రను ఓదార్చి, దిగడానికి తొందరపడుతున్న ధర్మేంద్రను దగ్గరకు తీసుకొని, సామానులతో పాటు వాళ్ల శాల్తీలను కూడా క్రిందికు దించాడు రవీంద్ర)

బిడ్డకోసం వెతికి తపించిపోయిన తల్లిలా, 'ఇదేందబ్బా', రవీంద్రబాబు గోరు దిగుతామన్నారు దిగలేదే. ఇక నేనెల్తా' తనలో తను అనుకొంటే తన మంచితనం ఎవరికీ తెలియదనుకొని అదే మాట పెద్దగా అని అక్కడి నుంచి తప్పించుకు పోబోతున్న పనివాడు పోలయ్య భుజం పట్టుకొని ఆపి, వాడి నెత్తిమీద సూటుకేసులు, భుజానికి బ్యాగులు తగిలించి ఆ మట్టి రోడ్డు మీద వాడి వెనుక నడవసాగాడు రవీంద్ర, భార్యాబిడ్డలతో.

వీళ్ల అడుగుల చప్పుడుకు మట్టి రోడ్డుకు అటూ ఇటూ కాలువల ఒడ్డున విడిది చేసిన కప్పలు దడదడమంటూ కాలువల్లోకి శబ్దం చేస్తూ దూకుతూ ఉంటే ఆ మసక చీకట్లోనే పరవశించి పోయాడు ధరేంద్ర, రేపు తాను ప్రాక్టీసు చేయబోయే లాంగ్‌జంపులు గుర్తుకొచ్చి.

రవీంద్ర స్వంత ఊరు నందలూరు. పదిహేనేళ్లుగా ఉద్యోగ రీత్యా మద్రాసులో ఉంటున్నాడు. అతని తల్లీదండ్రి నందలూరులోనే ఉంటున్నారు. దసరా సెలవులకు, సంక్రాంతి సెలవులకు, వేసవి సెలవులకు తప్పనిసరిగా తన





## నన్ను తప్పుపట్టద్దు

పంజాబీ గర్ల్ సిమ్రాన్ 'కమల్, సారికలు విడిపోవడంలో నా తప్పులేదు. వారిద్దరి మధ్యా ఎప్పట్నుంచో గొడవలు ఉన్నాయి' అంటోంది. 'కమల్ నాకంటే వయస్సులో చాలా పెద్దవాడు, అంతేకాక అతనొక గొప్ప నటుడు. అలాంటి వ్యక్తి తన సినిమాల్లో నటించమని అడిగితే ఎలా కాదనగలను, అంతేకానీ కమల్‌కు నాకు మధ్య ఎలాంటి ఎఫైర్ లేదు' అని బుకాయిస్తోంది. 'నాగార్జున, బాలకృష్ణ, చిరంజీవి లాంటి పెద్ద హీరోలందరితోనూ నటించాను. కావాలనే ఎవరో నా కెరీర్‌ను స్పాయిల్ చెయ్యడానికి కుట్రపన్నారు' అని బక్క పల్చని భామ సిమ్రాన్ వాపోతోంది.

స్వగ్రామానికి భార్యా పిల్లలతో వస్తుంటాడు రవీంద్ర. ఇప్పుడు సెలవులు కాకపోయినా ఇదే ఊళ్లో ఉంటున్న తన బాబాయి కుమార్తె పెళ్లి సందర్భంగా సెలవు పెట్టి మరీ వచ్చాడు.

మరుసటి రోజు రవీంద్ర బాబాయి, ఆ ఊరి ఎలిమెంటరీ స్కూలులో పాతికేళ్లుగా ఎలాంటి ట్రాన్స్‌ఫర్లు లేకుండా శాశ్వత టీచరుగా పేరు తెచ్చుకొన్న మాధవయ్య కుమార్తె పెళ్లికి ఆ ఊరి వాళ్లయిన అతని పాత శిష్యులు ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేసుకుంటున్న వాళ్లంతా వచ్చారు. వాళ్లలో రవీంద్రతో చదువుకున్న అతని క్లాసుమేట్సు కూడా ఉన్నారు.

రవీంద్ర స్నేహితుల ఆహ్వానం మీద వాళ్ల ఇళ్లకు వెళుతూ ఆ పగలంతా ఆనందంగా గడిపితే, తల్లి శచీంద్ర ఎంత కట్టడిచేసినా తప్పించుకు వెళ్లిన ధర్మేంద్ర గుంటలు దగ్గర, కాలువల దగ్గర చేరి కప్పలను బెదరగొట్టి వాటిలాగా లాంగ్‌జంప్‌లు ప్రాక్టీసు చేసి కప్పలకంటే ఘోరంగా ఒళ్లంతా బురద చేసుకొని ఇంటికి వచ్చాడు. తల్లికి తెలియకుండా నాన్నమ్మ దగ్గర జేరి బట్టలిప్పి స్నానం చేసి కొత్త బట్టలేసుకొని బుద్ధిమంతుడిలా ఆ రాత్రి పెళ్లి పందిట్లో హాజరయ్యాడు.

పెళ్లిలో జిగేల్‌మంటూ తిరుగుతున్న శచీంద్ర, రవీంద్రను సమీపించి, "ఏమండీ. మీరు చెప్పిన సూటు కేసులూ గీటు కేసులూ పజిల్ ఇక్కడున్న ఆడవాళ్లందరికీ వేశాను. పెళ్లి కూతురుతో సహా. ఎవరికీ అర్థం గాక బిక్క ముఖాలేశారు. గీటు కేసులంటే అర్థం చెప్పండి. వాళ్లని ఇంకా ఆశ్చర్య పరుస్తాను" అంది.

రవీంద్రకు తల తిరిగిపోయింది. 'ఇదెక్కడి ఖర్మరా బాబూ. గీటుకేసులకు బోడి అర్థం కూడానా. కాని ఆ మాటే అంటే ఇప్పుడు ఒప్పుకోదు శచీంద్ర.

"వాళ్లనలాగే సస్పెన్సులో ఉంచు. పెళ్లిలోగా చెబుతాను" అంటూ అప్పటికి శచీంద్ర చేతుల్లోంచి తాత్కాలికంగా తప్పించుకున్నాడు రవీంద్ర.

పెళ్లి పందిట్లో తదేకంగా తనవైపే చూస్తున్న సాదా చీర కట్టుకున్న ఒక స్త్రీని చూసి ఉలిక్కిపడ్డాడు రవీంద్ర. ఆమె అతని చిన్ననాటి స్నేహితుడు పరమానందం భార్య. పరమానందం, రవీంద్ర ఊళ్లోని ఎలిమెంటరీ స్కూలు నుంచి, ప్రక్క ఊరి హైస్కూలుకు రోజూ వెళ్లివస్తూ హైస్కూలు వరకూ కలిసి చదువుకున్నారు. రవీంద్ర తన వైపు చూడగానే అందుకోసమే ఎదురుచూస్తున్నట్లు ఆడవాళ్ల దగ్గరనుంచి లేచి వచ్చిన పరమానందం భార్య మంగమ్మ, పరమానందానికి ఆరోగ్యం సరిగా లేదని, మరుసటి రోజు ఇంటికి వచ్చి మాట్లాడమని చెప్పాడని వర్తమానం అందించి, తిరిగి తన స్థానంలోకి వెళ్లి కూర్చుంది.

## సెక్సీ గర్ల్

మిస్ ఇండియా 2002 నేహా ధూపియా ఒక పక్క మిస్ యునివర్స్ పోటీలకు వెళ్లడానికి సిద్ధమవుతూనే మరో పక్క సెక్సీ డ్రెస్‌లతో పార్టీలకు ఎటెండ్ అవుతూ నిర్మాతలను ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తోంది. నేహా వేసుకొనే దుస్తులు 'ఏక్ ఛోటీసీ లవ్ స్టోరీ'లో మనీషా, ఆమె డూప్ జెసికా వేసుకున్న వాటి కంటే సెక్సీగా ఉంటున్నాయని బాలీవుడ్ భోగట్టా. ఈ విషయాన్ని నేహా ధూపియాను అడిగితే 'మాది చాలా సంప్రదాయ కుటుంబం' అంటోంది. అంటే సంప్రదాయ కుటుంబాల వారు

మరుసటి రోజు ఉదయం పరమానందం ఇంటికి బయలుదేరాడు రవీంద్ర. మట్టి రోడ్డు లోంచి ఇటు తిరగ్గానే ఇంటిముందున్న మురుక్కాలవలోకి కొన్ని వందలు కప్పలు దడదడమంటూ దూకాయి. మురుగు కాలువ మీద వేసిన వెడల్పాటి తాటి బద్దమీద జాగ్రత్తగా అవతలికి నడిచి, విరిగిపోయిన ప్రహరీకి గేటులేని వాకిట్లోంచి లోపలికి నడిచాడు.

శిథిలావస్థలో ఉన్న మేడకంటే ఇంకా శిథిలావస్థలో ఉన్న పరమానందం వరండాలోని పాతకాలం పట్టె మంచంమీద నుంచిలేచి దగ్గుతూ రవీంద్రను లోపలికి ఆహ్వానించాడు.

మంచం క్రింద దుమ్ము పేరుకొని పోయి ఉంది. క్రింద బొద్దింకలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. అంత పెద్ద లోగిలిని ఒకప్పుడు పనివాళ్లు ఉండబట్టి ఏరోజు కారోజు శుభ్రం చేసేవాళ్లు, ఆర్థికంగా చితికిపోయిన ఈ రోజు వాడి పరిస్థితిని బొద్దింకలు కూడా హేళన చేస్తున్నట్లుగా ఉంది.


ఇంతలో రెండు బొద్దింకలు రవీంద్ర ఎడమకాలి బూటులోకి, నాలుగు బొద్దింకలు కుడికాలి బూటులోకి వెళ్లాయి. 'ఛ....ఛ....'



# ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సహజ శిలాతోరణం - తిరుమల శిలాతోరణం

సుమారు నాలుగు వందలా అరవైకోట్ల సంవత్సరాల వయస్సు కలిగిన "భూమి" అనేక అద్భుతాలను, ఆశ్చర్యాలను చవి చూసింది. ప్రకృతిలో జరిగిన మార్పులవల్ల భూమిపై అనేక సహజసిద్ధమైన అద్భుతాలు ఏర్పడ్డాయి. అటువంటి వాటిలో కలియుగ ప్రత్యక్షదైవంగా అశేష ప్రజల విశేష నీరాజనాలందుకుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి సమీపంలో సహజసిద్ధంగా ఏర్పడిన "శిలాతోరణం" ముఖ్యమైంది.

శేషాచలం పర్వతాలపై వున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో గల ఈ "శిలాతోరణం" భారతదేశంలో ఏకైక శిలాతోరణంగా గుర్తింపు పొందడంతో పాటూ ప్రపంచ ప్రసిద్ధిని పొందింది. ఏడుకొండలలో ఏడవకొండపైన వున్న ఈ సహజ శిలాతోరణం వయస్సు దాదాపు 150కోట్ల సంవత్సరాలు వుంటుందని శాస్త్రజ్ఞుల అంచనా. 1977వ సంవత్సరంలో "జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా" శాస్త్రజ్ఞులు దీనిని గుర్తించారు. సముద్రమట్టానికి 2800 అడుగుల ఎత్తులో ఉన్న శిలాతోరణం 10 అడుగులు ఎత్తు



కలిగి వుండి 25 అడుగుల పొడవును కలిగి వుంది. వాతావరణంలో జరిగిన మార్పులు, ముఖ్యంగా నీటి ప్రవాహాల కారణంగా ఏర్పడి వుంటుందని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో ఈ శిలాతోరణం మూడవ స్థానాన్ని పొందింది.

అమెరికా దేశంలోని ఊటలోగల "రెయిన్‌బో శిలాతోరణం" ప్రపంచంలో పెద్ద శిలాతోరణం. దీని పొడవు దాదాపు 300 అడుగులు. కాగా ఇంగ్లాండ్ దేశంలోని కట్‌త్రూ లేదా డాల్టిపియన్ శిలాతోరణం రెండో పెద్ద శిలాతోరణంగా పేర్కొనబడింది. తిరుమల సహజ "శిలాతోరణం" మూడవ పెద్దదిగా శాస్త్రజ్ఞులు గుర్తించారు.

ఈ శిలాతోరణంకు సమీపంలోగల చక్రతీర్థం వద్ద ఒకదానిపైన ఒకటి నిల్చొని వున్న పెద్దరాయి వుంది. ఇది కూడా ఒక అద్భుతమైన విషయంగా శాస్త్రజ్ఞులు భావిస్తూ వున్నారు. ఇంకా పరిశోధనలు జరిగినట్లయితే శేషాచలం పర్వతాల్లో ఇటువంటి అద్భుతాలు మరిన్ని బయటపడే అవకాశం వుంది. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించే భక్తులు ఈ ప్రకృతి అద్భుతాన్ని దర్శించి ఆనందించవచ్చు.

**- ఐ.ఎల్.ఎన్. చంద్రశేఖర్**

---

అంటూ బూట్లు తీసి విదలగొట్టి మళ్లీ వేసుకున్నాడు రవీంద్ర.

"ఏమిట్రా పరమానందం ఇలా అయిపోయావు. బొమ్మరిల్లులా ఉండే మీ ఇల్లేమిట్రా ఇలా శిథిలమయిపోయింది. ఎల్లప్పుడూ కొత్త పెళ్లి కొడుకులా ఉండే నీవేమిట్రా ఇలా శవాకారం దాల్చావు. నాకంతా అయోమయంగా ఉంది" అన్నాడు రవీంద్ర.

"అందుకేరా నీకీ నాలుగేళ్లుగా ముఖం చూపించంది. సేద్యమా, ఖర్చుపెట్టిన దానికి సమానంగా పంట రావడం లేదు. అలాగని రకరకాల వ్యాపారాలు మొదలుపెట్టి భారీగా నష్టపడ్డాను. ముగ్గురు ఆడపిల్లలు. ఒక్కొక్క వస్తువు కుదువకు వెళ్లేది. అప్పుల బాధలు భరించలేక త్రాగుడు మొదలు పెట్టా. ఇప్పుడు ఆరోగ్యం కూడా చెడిపోయింది" విరక్తిగా అన్నాడు పరమానందం.

'చిన్ననాడు మనం ఆడుకున్న ఇల్లు చూడాలని ఉందిరా' అని రవీంద్ర తన కోరిక బయటపెట్టడంతో, 'దానికేం భాగ్యం' అంటూ ఇల్లంతా తిప్పి చూపాడు పరమానందం.

పరమానందం ఒక్కో గదీ తిప్పి చూపిస్తూంటే వాళ్ల కాళ్లక్రింద బొద్దింకలు అటూ ఇటూ పరుగులు పెడుతున్నాయి. ఏ బుట్ట క్రిందా అవే. ఏ తట్ట క్రిందా అవే. ఇల్లు చూడ్డం అయిన తరువాత ఇంటి ప్రాంగణంలో అడుగు పెట్టారు. శిథిలమయి పడిపోయిన ప్రహరీ చుట్టూ మురికి గుంటలు. ఆ మురికి గుంటల నిండా కప్పలు. వాటి బెకబెక శబ్దాలు. చిన్నప్పుడు నానా ఫలభరితమైన చెట్లు నిండిన ఆ ప్రాంతం కోకిల శబ్దాలతో కువకువలాడేది. ఈనాడు కాకుల కర్కశమైన శబ్దాలు వినిపిస్తున్నాయి. ముచ్చటగా కుందేళ్లు పరుగెత్తిన ఆ ఇంట్లో, ఇప్పుడు బొద్దింకలు స్థిరనివాస మేర్పరుచుకున్నాయి.

ఎలాగయినా స్నేహితుడ్ని కష్టాల్లోంచి బయటకు లాగాలనుకున్న రవీంద్ర అతనికొక సలహా ఇచ్చాడు. సందేహిస్తూనే ఒప్పుకొన్నారు పరమానందం, అతని భార్య.

ఆ రాత్రి భోంచేసిన తరువాత వక్కపొడి అందిస్తూ, రవీంద్ర చెవిలో చిన్నగా అంది శచీంద్ర. 'ఏమండీ ఆ గీటు కేసులంటే ఏమిటో చెప్పరూ. వాళ్లంతా ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. రేపు వేకువజామున మనం ఊరెళ్లిపోతున్నాంగా' అంది.

నిద్రపోతున్న పిల్లితోక తొక్కిన ఎలుకలా బిత్తరపోయిన రవీంద్ర, "గీటు కేసులంటే నిజంగా నాకు తెలియదే. ఆ పదం మొదట వాడింది నువ్వే కనుక ఏనాటికయినా నువ్వే చెప్పాలి" గంభీరంగా అన్నాడు.

వ్యవహారం అటు తిరిగి ఇటు తిరిగి తన మీదికే వచ్చేసరికి కిక్కురుమనకుండా అక్కడ నుంచి వెళ్లిపోయింది శచీంద్ర. హాయిగా గాలి పీల్చుకున్న రవీంద్ర ఆ వేకువన భార్యా బిడ్డలతో తిరుగు ప్రయాణమయ్యాడు.

ఆ తరువాత రెండు సంవత్సరాలు నందవరం వెళ్లడానికి వీలు కాలేదు రవీంద్రకు. ఈ మధ్యకాలంలో ధర్మేంద్ర నిజంగానే లాంగ్ జంప్‌లో ఫస్టు ప్రైజులు సాధించాడు. మళ్లీ వేసవికి శచీంద్ర, ధరేంద్రలతో తిరిగి నందలూరు బయలుదేరాడు.

యధాప్రకారం నెల్లూరులో రైలు దిగి అక్కడ నుంచి బస్సులో ప్రయాణం సాగించాడు. ఊరు చేరిన రవీంద్రకు నందలూరు నందనోద్యాన వనంలా కనిపించింది. తెల్లని లైట్ల కాంతిలో పచ్చగా వెలిగి పోతున్న అందమైన ఇళ్లు. మట్టి రోడ్డు స్థానంలో సిమెంటు రోడ్డు. ఎంతో రిచ్‌గా ఉంది.

"కప్పలూరు. కప్పలూరు" గట్టిగా అరుస్తున్నాడు కండెక్టరు.

'నందలూరు'ను పట్టుకొని 'కప్పలూరు' అంటావేమిటయ్యా అని అనుకొంటుండగా కండెక్టరు మాటలను నిజం చేస్తూ రోడ్డు కొక ప్రక్కన 'మంగమ్మ కప్పల ఎగుమతి వ్యాపారం, నందలూరు' అన్న బోర్డు కనిపించింది. 'ఓహో ఇందుకే కాబోలు దీన్ని కప్పలూరు అంటున్నారు' అనుకున్నాడు ధర్మేంద్ర. మరో ప్రక్కన రవీంద్రకు 'మంగమ్మ బొద్దింకల ఎక్స్‌పోర్టు ప్రైవేటు లిమిటెడ్' అన్న బోర్డు కనిపించింది.

ఎప్పటిలా పోలయ్య వచ్చి సూటు కేసులు అందుకున్నాడు. ఇంటికి వచ్చి భోజనాలు అయిన తరువాత ఊరిలో వచ్చిన మార్పు గురించి అడిగాడు రవీంద్ర.

రవీంద్ర తండ్రి గర్వంగా మీసాలు మెలేసి, "నువ్వు ఆ పరమానందంతో కప్పలు, బొద్దింకలు మద్రాసులో కాలేజీలకు అవసరమని అక్కడ చాలా డిమాండు ఉంటుందని చెప్పావట. నువ్వెళ్లిన వారం రోజులకు నువ్వు పంపిన కాంట్రాక్టరు వచ్చాడు. దాదాపు నాలుగు నెలలు వాడింటి చుట్టూ ఉన్న మురికి గుంటల్లోవి, కాలువల్లోని కప్పల్ని సప్లయి చేశారు మొగుడూ పెళ్లాలు. అదే విధంగా ఇంట్లో బస్తాల క్రింద, గిన్నెల క్రింద, చూరులో ఉన్న బొద్దింకలను కూడా నాలుగు నెలలు సప్లయి చేశాడు. లక్షలు సంపాదించాడు. తరువాత అదే కాలువలో, గుంటల్లో కప్పల్ని పెంచడం మొదలు పెట్టాడు. వాళ్లకొస్తున్న ఆదాయం చూసి మిగతా వాళ్లు కూడా తమ పొలాల్లో గుంటలు చేసి కప్పలు పెంచడం ప్రారంభించారు. మనకూ ఓ నాలుగు 'కప్పల గుంటలు' ఉన్నాయిలే. పరమానందం, మంగమ్మ మిగతా వాళ్ల దగ్గర రైతులకు కప్పలు కొని కాంట్రాక్టరుకు హోల్‌సేల్‌కి అమ్ముతున్నారు. ఈ మధ్య ఒకరి గుంటల్లోని కప్పలు మరొకరి గుంటల్లోకి దూకి లెక్కలు తేలక తలలు పగుల కొట్టుకొనే దాకా వచ్చింది."

"అయ్యో" అన్నాడు రవీంద్ర.

"అయ్యో ఏమిట్రా. ఇప్పుడా బాధ లేదులే. ఒకరిగుంటల్లోని కప్పలు మరొకరి గుంటల్లోకి దూక కుండా చుట్టూ ఎత్తుగా ఇనుపకంచెలు ఏర్పాటు చేసుకున్నారు. ఇంతకుముందు పాతికవేలున్న ఎకరం విలువ దీని మూలంగా ఇప్పుడు రెండు లక్షలకు పెరిగింది. ఊళ్లో అందరూ కప్పలు మూలంగా బాగుపడ్డారు." తృప్తిగా నవ్వాడు రవీంద్ర తండ్రి.

మద్రాసు కాలేజీలో జువాలజీ లెక్చరరయిన రవీంద్ర తను పరమానందంకి ఇచ్చిన సలహా సూపర్‌సక్సెస్ అయినందుకు తెగ ఆనందపడిపోయాడు. ఒకప్పుడు కప్పలను ఏవగించుకున్న ఆ ఊరి వాళ్లు ఇప్పుడు వాటిని సాగు చేయడం అప్పడాలు తిన్నంతగా ఇష్టపడుతున్నారు.

"ఇప్పుడెలా ఉన్నారు పరమానందం, వాడి భార్య మంగమ్మా"

"వాడికేం. కప్పల వ్యాపారంలో బాగా సంపాదించాడు. నాలుగు లక్షలు ఖర్చుపెట్టి పాత మేడ ప్రక్కనే కొత్త మేడ కట్టాడు. పాత మేడను బొద్దింకల పెంపకానికి అలాగే ఉంచేశాడు. భార్యా పిల్లలకు చాలా నగలు చేయించాడు. రేపోమాపో కారు కొనబోతున్నాడు."

తండ్రి మాటలు వింటూ రవీంద్ర ఆలోచనలో మునిగిపోయాడు. కొంతకాలం తరువాత ప్రస్తుతం కోస్టల్‌లో నిత్య కళ్యాణంలా ఉన్న ప్రాన్‌కల్చర్‌లా రేపాక నాటికి ఈ 'ఫ్రాగ్ కల్చర్' కూడా సర్వత్రా వ్యాపిస్తుందేమో చేపల పెంపకంలా బొద్దింకల పెంపకం కూడా ఊరూవాడా గృహపరిశ్రమగా వెలుస్తుందేమో? వేచి చూడాలి.

❀


## త్వరలో ప్రారంభం!

కొత్త సీరియల్

# చక్రవ్యూహం

ఉత్కంఠ భరితమైన కథా సంవిధానంతో

చిత్ర విచిత్రమైన మలుపులతో

ఆద్యంతం పాఠకులని ఆకట్టుకునే రీతిలో

ప్రముఖ నవలా రచయిత్రి

## సూరేపల్లి విజయ

రూపకల్పన చేసిన

సరికొత్త సీరియల్

# చక్రవ్యూహం

త్వరలో ప్రారంభం